


# శిక్ష

## కాశీభట్ల వేణుగోపాల్

ఏవేవో భ్రమాతరంగాలు స్పృహ మగతల కొసలను పట్టుకు వేళ్లాడుతూ ...

గాంధీ మొహమ్మీద ఓ బొద్దింక!

క్రైమ్ లిస్టుల నల్లబల్లమీదో బల్లి ... గాంధీ మొహం బొద్దింకన్కర్చుకునేందుకు. మొహమ్మీద బొద్దింక వాలినా బోసి నవ్వు నవ్వుతున్నాడు గాంధీ.

రేపు ల్లేవు ... నిల్ ... కొట్టివేత గీత ... మా పోలీసుల్చేసే రేపులు నేరాలు కావు!

చెయిన్ స్నాచ్‌లు ... మూడొందలోటి...!

హెచ్‌బీలు ... నూటెనభై తొమ్మిది...!

హింసల్లిస్టు చదివేలోపల గాంధీ మొహ్హమీ్మంచెగిరి రైటర్ టేబిల్మీది, పోలీస్ టోపీమీద వాలింది బొద్దింక. గాంధీ 'హా!' అనే లోపల పోలీస్ టోపీని భరించలేక బొద్దింక మళ్లీ గాంధీ బొమ్మమీదే వాలింది.

బొద్దింక ... గాంధీ ... పోలీస్ టోపీ ...!

జుగుప్స ... అహింసా ... జుగుప్స ...

ప్రాణాలున్న శిలాజం ... ప్రాణం పోయిన రాజకీయ పవిత్రత .... ప్రాణాలు తీసే పాడు కంపూ!

నాలుక మందంగా ఉంది. కళ్లు అంటుకుపోయినయ్.

మాసిన తెల్లచొక్కా. ఖాకీ పాంటు.

సస్పెండెడ్ ఎస్సై ఫౌం డడర్ల ఇన్‌ఫ్లుయన్స్ ఆఫ్ ఆల్కహాల్ ఆన్ డ్యూటీ ... డీసీపీ సికిందర్గాడు చేసిన లాకప్ మర్డర్కి తాను బలి!

అండర్ల ఇన్‌ఫ్లుయన్సాఫ్ ఆల్కహాల్ ... 'ఓహోహో...!' అప్పుడేమో తెలీదు.... ఇప్పు డొంటినిండా నరనరానా అదే!

చిన్నగా లేచి, వణుకుతూ వణుకుతూ వెళ్లి, పాయిఖానాల ముందున్న నల్లా దగ్గర మొహం కడుక్కుంటుంటే

"లంజెకొడ్కు యెవ్వ డ్వస్పడో గానీ మన సీసీయస్కి దామాద్దైండు గద భై ... గా డీసీపీ గాని కూనీ కోసరానికి మన్తోని గీ తాగబోతోన్ని సాకిస్తున్నరు!" గట్టిగా అంటూ విసుక్కుంటున్నాడు రైటర్.

"ఊకో సార్! అయ్నకి మనం బెట్టుడేముంది గనక ... పెద్దసార్లకి బొయ్యేదాన్ల గీయన కిస్తున్నం!" లెవెన్ జీరో టూ వెంకటేశ్వర్లంటున్నాడు.

మొహం కడుక్కుని లోపలికొచ్చా.

"యేం సారూ! ఇంగ షురూ జేసుడేనా?" అని వికవికా నవ్వాడు రైటరు. "నీ కతే బాగుంది పో! దూపగైతే గుడుంబా, బుక్కవడ్తే టేషన్ల బువ్వ!" అని మళ్లీ బొజ్జ లొడలొడా ఊగేలా వికవికా నవ్వాడు.

వాడి అవహాస్యాన్ని వినా అసహ్యాన్ని పట్టించుకునే దశ పోయింది.

సీసీయస్ బైటికొచ్చా.

సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ... నిజమే ... నేరాలన్నింటికీ కేంద్రం ఇదే గదా!

పిల్ల కానిస్టేబుల్ ఇబ్రహీం మోపెడ్ స్టార్ట్ చేస్తున్నాడు.

"బాబూ! లక్ష్మి విలాస్ లాడ్జి దగ్గర డ్రాప్చేసి పో!" అని వాడి అంగీకారం లేకముందే వెనకాల కూచున్నా.

వాడు విసుక్కున్నాడో, తిట్టుకున్నాడో, అసహ్యించుకున్నాడో నా కనవసరం! నా అవసరమంతా వేరే ... వేరే ... వేరే!

మోపెడ్ కదలబోతుంటే "ఓయ్ సెవెన్లెవెన్!" గట్టిగా అరిచినట్టు పిలిచి చప్పట్లు కొట్టి బొర్రూపుతూ మెట్లు దిగుతూ రైటరు.

ఏడొందల పదకొండు ఇబ్రహీం మోపెడ్ ఆఫ్ చేశాడు.

రొప్పుతూ దగ్గర కొచ్చాడు రైటర్. నా చేతిలో ఓ నల్ల రూపాయి నాణెం పెట్టాడు "గా నాయక్ లంజొడుకు మాల్దెస్తే ఫోన్గొట్టు... గన్నె తాగొద్దు! గీడికొచ్చినంక పోస్తంలే! సమ్జయిందా?" అన్నాడు.

నను గూర్చిన సంబోధనల్లో 'మీరు, సర్' మాయమై రెండున్నరేండ్లయింది. 'ఓయ్, నువ్వు' సమక్షంలో, 'గా లంజొడుకు ..., తాగుబోతోడు' పరోక్షంలో!

అర్థమైందన్నట్టు తలూపాను.

సస్పెండెడ్ ఎస్సై ఫౌండడర్ల ఇన్‌ఫ్లుయెన్సాఫ్ ఆల్కహాల్ ... తాగుబోతు లంజొడుకు ... సీసీయస్ దామాద్ ... ఇప్పుడు పోలీసిన్ఫార్మర్ కూడా నన్నమాట.

అన్ని భావాలకూ ఒక్కటే రియాక్షన్ నా మొహమ్మీద. కాండ్రించి ఊసిన ఉమ్ము వడ్డా ... స్టేషన్ గోడకు తాపడమైన గాంధీ మొహమ్మీదలా బొద్దింక వాలినా ... నంబరాఫ్ క్రైమ్‌ల లిస్టు బ్లాక్ బోర్డు మీదలా నా మీద బల్లి పాకినా ... లాకప్‌లో ఇంటరాగేషన్లో ఉన్న దరిద్రుడికిమల్లే నీళ్లడిగితే ఖాకీ పాం ట్లోపన్నేసి మా రక్షకభటులు ఉచ్చలు పోసినా ... సకార వికారాల్లేని ముఖం నాదైపోయింది.

సికందర్‌గాడు చేసిన బడిపంతులు ఖూనీతోటే నేనూ ఖూనీ అయిపోయా. ఇప్పుడు నాదో శవం ముఖం. రైగర్ మార్టిస్‌తో నీలుక్కుపోయింది. వాడు డీసీపీ కాబట్టి అప్పుడు డ్యూటీలో ఉన్న ఎస్సైను నేను కాబట్టి ... కమ్యూనిస్టు సింపతైజర్ అన్న పేరుంది కాబట్టి ... బడిపంతులు ఖూనీకోరు నేనే అయిపోయా. సస్పెక్ట్ బీటెన్టు డెత్ బై ఎస్సై ఆన్ డ్యూటీ హూ వాజ్ ఫౌండ్ అండర్ల ఇన్‌ఫ్లుయెన్సాఫ్ ఆల్కహాల్ ... అంతే! తాగుడంటే ఏమో తెలీన్నేను ఇప్పుడో పచ్చి అస్సల్ సిస్సల్ తాగుబోతుని ... లంజొడుకు ... సీసీయస్ దామాద్‌గాడిని ... ఆల్వేస్ అండర్ల ఇన్‌ఫ్లుయెన్సాఫ్ ఆల్కహాల్ ... వెనకా ముందూ ఎవ్వరూ లేని నాకు సీసీయస్సే ఇల్లైంది. వాడు చేసిన నేరానికి పరిహారమేనన్నట్టు డీసీపీ నన్నిక్కడే ఉండనిస్తున్నాడు. ఇప్పుడు నాకు స్టేషనే ఇల్లు.


000

దేశంలో సారాయి నిషేధం ... ఛీప్ లిక్కర్ పేరుతో సీసాల్లో సర్కారు వారే రంగు సారాయాన్నమ్మడం చట్టబద్ధం! ఖద్దర్లూ, ఖాకీలూ కలివిడిగా పాల పాకెట్లమ్మినట్టు సారా పాకెట్లమ్మడం కళ్లకు బ్లైండ్లు కట్టిన చెక్కగుర్రం-గవర్నమెంటుకు కనబడదు.

నాయక్‌లాంటి కొండజాతి వాళ్లకు తెల్సిందీ, చేయగల్గిందీ ఆ అడవిలో దొరికే పువ్వూ, కాయా, కొమ్మా, చిగురూ, రెమ్మజిగురూ కలిపి సారా వండడమే. సీకాయా, కుంకుళ్లూ ... ఆకులూ మూలికల్తోపాటు కాచిన సారా అమ్మడం మాత్రమే వాడికి తెల్సు. సారా అమ్మడం నేరమంటే వింతగా చూసేవాడు, "కూనీ శేస్ననా దొరా?" అని అడిగేవాడు. నాగరికత వాణ్ణీ, వాళ్లలాంటి వాళ్లనూ కూడా తాకేసి వాళ్లనీ కల్మషం చేసేసిందెప్పుడో!

వాడి సారాకు మంచి రేటన్న సంగతి

మిగతాది 84వ పేజీలో.....



.....15వ పేజీ తరువాయి

పోలీసులే వాడికి చెప్పారు. "నువ్వింత కమ్ము!" "మాకింత ఇవ్వు!" ... "నీ కింత మిగులు" అన్న లెక్కలు నేర్పారు. రెణ్ణెల్లకోసారి నిన్ను పట్టుకుంటాం ... కేసు వేస్తాం ... మాకూ ఆఫీసులో నేరాల లెక్కలు వుండాల్సిన అగత్యముందని వాడికి చెప్పేశారు.

షరా మామూలుగా ఈ రోజు నాయక్ సారా తెచ్చేరోజు. నేనెల్లి వాడు తెచ్చిం తర్వాత రైటర్గాడిచ్చిన రూపాయతో సీసీయస్‌కి ఫోన్చేస్తా ... వాళ్లొచ్చి రైడ్ చేస్తారు ... వ్యవస్థీకృత నేరం!

నాయక్ నవ్వుకుంటూ సారా కాన్తో వానెక్కుతాడు. వాళ్లనే మామూళ్లనబడే రొక్కం ఇచ్చేస్తాడు. దర్జాగా రైటర్ దగ్గరో, ఇంటో హెడ్డు దగ్గరో సిగరెట్టిప్పించు క్కాలుస్తాడు. పెద్ద చౌక్ దగ్గర వాణ్ణి మర్యాదగా దింపేస్తారు. మళ్లీ ఏ మూణ్ణెళ్లకో తంతు రిపీటవుతుంది. కాన్లో సారా పోలీసుల్లో తాగేవాళ్లందర్కీ వెళ్తుంది. డబ్బు మాత్రం హోదానుబట్టి బట్వాడా అవుతుంది.

000

లక్ష్మీవిలాస్ పక్క సందులోంచి నడుస్తున్న పందులూ, కుక్కలూ దిబ్బమీద ఎంగిలాకులకోసం భీకరంగా యుద్ధం చేస్తున్నాయి. ఆ వీధిలో రెండు వీధి లైట్లున్నా అవెప్పుడూ వెలగవు. మునిసిపాలిటీ వాళ్లు వేసివేయుగానే ఇద్దరు ముగ్గురు కుర్రాళ్లను పిల్చుకొచ్చి అంబేద్కర్‌నగర్ ఆడవాళ్లు బల్బులు పగలగొట్టిస్తారు.

వాళ్లకి ఆ చీకటి మురికిసందే పాయిఖానా. యే తెల్లవారుజామునో, లేదూ రాత్రి చీకటి పడ్డ తర్వాతో ఆ కాలనీ ఆడవాళ్లు డబ్బాలూ, చెంబులూ తీసుకువస్తారు ఆ సందులోకి ఆ అవసరం తీర్చుకోడానికి.

వాళ్లకు పాయిఖానాలు శాంక్షనై నాలుగేళ్లయింది. కాయితాలూ, సంతకాలూ, టెండర్లూ ఫైనలైజైనై ... ముడుపుల్లో తకరారు కారణాన ... ఆ కాలనీ ఆడవాళ్లకి వీధి దీపాలు పగలగొట్టించే తప్పు తప్పట్లేదు.

ఆ చీకటి సందులోంచి మనుషులూ, పశువులూ విసర్జించిన దుర్గంధంలోంచి నడుస్తూ రసూల్ గరాజ్ చేరుకున్నా.

యెప్పుడో గుడ్డి రసూల్ అనబడే ఓ మిలట్రీవాడు అక్కడ గరాజు నడిపేవాడు. వాడూ లేడు, వాడు నడిపే గరాజూ లేదు. దాని పేరు మాత్రం అవశేషంగా మిగిలుంది.

అక్కడిప్పుడు బండ్లు రిపేరు కావు. నాయక్ నాటు సారా అమ్ముతాడు. పడిపోయిన గోడకానించి వేసిన వారపాకలో ముగ్గురాడవాళ్లతో ఓ ముసల్ది ముండలఖానా నడుపుతోంది.

నాయక్ సారాకోసం వచ్చేవాళ్లకోసం కుంటి నూర్జహాన్ ఇంట్లో ఏసుకొచ్చిన దోసెలూ, చిట్టి వడలూ అమ్ముతూంటుంది. దాని కాలు అవిటిది. పోలియో వచ్చి చచ్చుపడిపోయింది. దాని మొగుడుముండాకొడుకు దౌర్జన్యానికి గురై పెనమ్మీద పడి పక్కచెంప కాలిపోయింది. వికృతత్వమంతా మూర్తీభవించినట్టుంటుంది నూర్జహాన్.

నేను గరాజ్ చేరుకున్న పది నిముషాలకి ఆటోలో వచ్చి నాయక్ రెండు జెర్రీ కాన్లతో దిగాడు.

అవినీతీ, ఈజీ మనీ వాడి గ్రామీణ నైర్మల్యాన్నీ, సంస్కృతినీ కలుషితం చేశాయి.

సైను పంచెతో గళ్ల చొక్కాతో తలపాగాతో వచ్చేవాడు పాంటూ స్లాగుల్లోకి మారాడు. బుర్రమీసాలు కత్తిరించి పత్తించాడు. చెవిలో పోగులు మాయమయ్యాయి. నాగరికుడైపోయాడు.

"నమస్తే దొరా! జల్దొచ్చినవ. గిప్పుడె వచ్చిన. ఇంగ బోనీ గాలె. గిసింత గానీ!" అన్నాడు నన్ను చూడగానే.

నాకు ఊరికే మందు పోయడానికని అన్నాడు. వాడికి తెల్సు నేను సస్పెండయిన ఎస్సైనని ... వాడి దగ్గరకెళ్లి చెప్పేశా అస్సల్సంగతి!

వాడి మొహంలో భయం కాదు, విసుగు పుట్టింది. "బాంచెత్! అచ్చె పైలికి పెడ్తమన్నడు గద్సారా కేసు! ఒక్క మైనా ముందు గాల్నంటే యేం జేయాలె ... ధూత్తెరికి!" అని ఊశాడు.

కాస్సేపు మౌనం వహించి ఓ కాన్ తీసుకెళ్లి ముండలఖానా వారపాకలో దాచేసి వచ్చాడు. ఇంకో కాన్లోంచి ఓ ప్లాస్టిగ్లాసుడు సారా నాకు ముంచి ఇచ్చాడు. "ఇద్దాగు దొరా! టేషన్లో నీ కోసరానికి బచాయిస్తరో, లేదో బాఢ్ఖవ్వు!" అని ప్రేమగా అన్నాడు.

నే తాగేసి వెళ్లి రైటర్‌గాడికి పబ్లిక్ బూత్ నుంచి ఫోన్ కొట్టా. పది నిమిషాల్లో వ్యానొచ్చింది.

దాని ఖర్మనో యేమో వ్యానొచ్చే ఓ రెండు నిమిషాల ముందే కుంటి నూర్జహాన్ దోసెల బుట్టతో కాలీడ్చుకుంటూ వచ్చింది. "ఫో... ఫో!" అని నాయిగ్గాడు తోలేలోపలే మావాళ్ల మంద దిగిపోయింది.

నాయక్, వాడి సారా క్యానూ, నేనూ ఎక్కాము. మా రైటర్‌గాడు కుంటి నూర్జహాన్ని చూసి, "ఎక్కే, రండా! పెషల్ వ్యాన్ గావల్న





## మిస్ ఫ్యాటీ పోటీలు

స్థూలకాయులైన స్త్రీలు సాధారణంగా నలుగురిలో తిరగడానికి సిగ్గుపడుతూ తమలో తాము కుమిలిపోతూ ఆత్మన్యూనతా భావంతో కాలంగడుపుతుంటారు. అలాంటి రోజులకు కాలం చెల్లిందనడానికి ఈ ఫోటోలే నిదర్శనం. న్యూయార్క్‌లోని మన్‌హాటన్‌లోని బిగ్ లేడీస్ క్లబ్ కేవలం స్థూలకాయులైన స్త్రీల కోసమే ఏర్పాటు చేశారు. స్థూలకాయుల్లో ఆత్మన్యూనతా భావాన్ని తొలగించి వాళ్లలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ క్లబ్ ఉద్దేశం. వీళ్లు కూడా తరచూ ఫ్యాషన్ షోలు నిర్వహిస్తారు. గెలిచిన వారికి మిస్ బిగ్ ఫ్యాటీ అవార్డు ఇస్తారు. కిందటి మిస్ బిగ్ ఫ్యాటీ అవార్డు అందుకున్నామె 72-63-72 కొలతలతో 400 పౌన్ల బరువు గల నాన్సీ

ఎమ్. ఉదయభాను

నీకు?" అని వెనకనుంచి ఆ కుంటిదాన్ని ఒడిసి పట్టుకుని వ్యాన్లోకి ఎత్తేశాడు. వాడు ఆమెను పట్టుకున్నప్పుడు ఎక్కడ పట్టుకున్నాడో అందరూ చూస్తూనే ఉన్నారు. "అయ్యో... సారూ! దోసెలమ్ముకునేదాన్ని ... కుంటిముండని నన్నిడసండ్రి సరూ! దిక్కులేని ముండన్నేవరా ... నీ కాల్మొక్త!" అంటూనే ఉంది.

మా రైటర్గాడు వికవికా నవ్వుతూ ఆమె బుట్టలోంచి ఓ చిట్టి వడ తీసి కొరికి, "కాలు కుంటిదైనా మస్త్ కండ ఉందే నీకు! సేతులు పట్టి ...!" అని అందరివైపూ చూశాడు.

పెద్ద చౌక్ దగ్గర వ్యాన్ నిలబెట్టారు. నాయక్ జేబులోంచి రైటర్ జేబులోకి కరెన్సీ కాయితాలు మారాయి. వాడు దిగిపోయాడు.

"నోన్చ్చతా సారూ! కాల్మొక్త నన్నిడ్సండ్రి!" అని కుంటి నూర్జహాన్ కొట్టుకుంటూనే ఉంది.

000

సీసీఎస్ వెనకాల గది.

నాయక్ ఇచ్చిన డబ్బు బట్వాడా అయిపోయింది.

కుంటి నూర్జహాన్ ఏడుస్తూనే ఉంది.

సీఐ వెళ్లిపోయాడు.

క్యాన్లో సారా గ్లాసుల్లోకీ, తాగేవాళ్ల కడుపుల్లోకీ చేరుతోంది.

లెవెన్ జీరో టూ వెంకటేశ్వర్లు ఓ పొడువాటి సీసానిండా నింపుకున్నాడు. "మా ముసిలోని కోసరానికి ..." అంటూ.

సెవెన్లెవెన్ ఇబ్రహీం బెంచీమీద కూచుని తలని రెండు చేతుల్తో పట్టుకున్నాడు. నిర్మలుడూ, స్వచ్ఛమైనవాడూ, యువకుడూ అయిన ఇబ్రహీం పై అధికారులముందర నిర్వీర్యుడు.

మూడు నిండు గ్లాసుల సారాతో కైపెక్కిన రైటర్ లేచి ... కుంటి నూర్జహాన్ భుజమ్మీద చెయ్యేశాడు.

"దొరా! వచ్చి బాలింతని. పన్నెండ్దినాలై కాన్పై ... నన్నిడ్సు దొరా! కాల్మొక్త... పాపం, దొరా!" తల అడ్డంగా ఊపుతూ ఏడుస్తోంది.

ఇబ్రహీం అసహనంగా కదుల్తున్నాడు బెంచీమీద.

"అచ్చా ... జచ్చాంటే ఇడుస్తానే ... పోరడా, పోర్యా కాన్పుల?"

"పోరడే దొరా! పురట్లనే సందిగొట్టి జచ్చిండు దొరా! వచ్చిగున్నా ... నన్నిడ్సు దొరా!"

"అవ్ ... బాలింతంటరోయ్! ఓయ్ ఇబ్రహీం! వచ్చి దీని పాలు బితుకు సూస్తం!" అని వికవికా నవ్వాడు.

(ఈ సంఘటన ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన వాస్తవ బీభత్సం)

ఇబ్రహీం లేచి బైటి కెళ్లిపోయాడు. మామూలే అన్నట్టు మిగిలిన వాళ్లున్నారు.

ఓ గ్లాసు మళ్లీ సారా నింపుకుని కొద్దిగా తాగి టేబిల్మీద పెట్టి కుంటి నూర్జహాన్ని సెల్లోకి ఈడ్చుకు వెళ్లాడు రైటర్.

"ఓ(....!" అని విలపిస్తూనే ఉంది నూర్జహాన్.

బైటికెళ్లిన పిల్ల కానిస్టేబుల్ ఇబ్రహీం లోపలికొచ్చాడు. వచ్చి రైటర్ వదిలేసిన గ్లాసును చేతిలోకి తీసుకున్నాడు. బైటికెళ్లి గోడకు అటువైపు తిరిగి సగం ఉన్న ఆ గ్లాసును నింపేశాడు.

జిప్ పెట్టుకుంటూ వచ్చి ఆ గ్లాసు టేబుల్మీద పెట్టి, "ఆ పందికి ఇంతకంటే శిక్ష నే నెయ్యలేన్సార్!" అని కళ్లు తుడ్చుకుంటూ బైటికెళ్లిపోయాడు.

*(అంకితం : పోలీస్ జీవితాన్ని ఖాకీ కరకులో కాకుండా మనిషి 'మల్లు'లో జీవించిన రిటైర్డ్ ఎస్పీ ... అన్నయ్య శ్రీ పిన్నదరి శ్యాంసుందర్గారికి)*

■


**అద్దె ఇంటికి ఇక స్వస్తి**
**సొంత ఇంటికి స్వాగతం**

అద్దె ఇంటి వారు సొంతింటి వారుగా మారే సాధనం జనప్రియ రూపకల్పన చేసిన వినూత్న పథకం

కొత్త వత్సరానికి స్వాగతం పలుకుదాం- అద్దె ఇంటికి తద్వారా కలిగే ఇబ్బందులకు స్వస్తి చెప్పి జనప్రియ ఇంజనీర్స్ సిండికేట్ వారు మధ్య, అల్పాదాయ వర్గాల కోసం రూపొందించిన వినూత్న పథకం ద్వారా సొంతింటి వారు కమ్మని ఆహ్వానిస్తుంది. సివిల్ ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని, అపార అనుభవాన్ని కలబోసుకుని నాణ్యమైన నిర్మాణాలకు మారుపేరుగా నిలచి నిర్మాణ పరంపరను సాగిస్తూ, ఈ క్రిందిజనప్రియ నిర్మాణాలను మీకందిస్తూ వచ్చే వత్సరానికల్లా భాగ్యనగరంలోస్వంత ఇల్లు కల భాగ్యవంతులు మీరు కావాలని మనసారా కోరుకుంటున్నది మీ జనప్రియ.

**JANAPRIYA VILLA** at LALAPET

60 Semi Deluxe Flats are available in the Cost range of Rs. 3,72,750/- to Rs. 3,90,500/- * Independent type of Flats * Approved by MCH * Possession with in 9 months

**JANAPRIYA ABODES** at MUSHEERABAD

286 Deluxe Flats are available in the cost range of Rs. 3,82,250/- to Rs. 6,18,750/- Approved by MCH * Possession with in 9 months.

**JANAPRIYA SAINEST** at JEEDIMETLA

350 Flats single and Two Bedroom Flats are available in the cost range of Rs. 1,36000/- to Rs. 2,27,550/- *Construction Commenced * Approved by HUDA.

**JANAPRIYA MAHANAGAR** at MEERPET Near DRDL Midhani

A Township of 1200 Flats Single & Two Bedroom Flats are available in the cost range of Rs. 94,905/- to Rs. 2,09,625/- *Construction Commenced * Possession with in 6 months.

**JANAPRIYA APARTMENTS PHASE V** at MIYAPUR

750 Single & Two Bedroom Flats are available in the cost range of Rs. 1,20,475/- to Rs. 2,53,750/- * Booking is in Progress.

**JANAPRIYA SOUTH CITY** at ATTAPUR Near Mehdipatnam.

A Township in 22 acres of land single and two bedroom flats, Independent Duplex Houses, Semi Deluxe Flats are available in the cost range of Rs. 1,36,000/- to Rs. 9,15,500/- * Booking is in Progress

**JANAPRIYA NORTH CITY** at KAPRA

A Township in 30 Acres of Land Two Bedroom independent Duplex Houses, Flat Houses and Flats are available in the cost range of Rs. 1,02,600/- to Rs. 4,00,000/- * Booking is in Progress

**JANAPRIYA WEST CITY** at MIYAPUR

A Township in 50 Acres of Land independent Houses, Flat Houses and Flats are available in the cost range of Rs. 1,02,600/- to Rs. 4,08,000/- * Booking is in Progress



★ Deluxe Flats are also available at Ashok Nagar

★★ 2 Bed Room Flats are available in Bangalore Also in the Cost range of Rs. 1,91,100/- to Rs. 3,89,000/-

★★★ Lift Facility is available in all our Projects

విక్రమ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలతో

మీ

కె. రవీందర్ రెడ్డి B.Tech (Civil) M.I.E., M.I.G.S.
Chairman & Managing Director

Team of Engineers Dream of Masses

**ENGINEERS SYNDICATE (INDIA) PVT.LTD.**

Corporate Office : Janapriya House, 3-6-115/A, St. Mary's College Road, Himayathnagar, ✆ (040) 3222999, 3222666, 3222333

Admn. Office : 468, VIII, Main XIII Cross, Wilson Garden Bangalore ✆ (080) 2271381, 2210618, 2241487

అద్దె ఇల్లు ఎందుకు దండగ ! ఇంజనీర్స్ సిండికేట్ ఉండగ !!